# పూలతోటలో ముళ్ళుంటాయ్..!



20వ. రచనగా...మీ ముందుకు....

## నల్లా సాయి రెడ్డి

# ప్రకృతిమ్ సుందరమయమ్

" పూలతోటలో ముళ్ళుంటాయ్..! " శీర్షికను చూసి హార్టికల్చర్ బుక్ అనుకుంటారేమో లేదండి ఇది " హార్ట్ కల్చర్ బుక్ ". చిన్నతనం చిలిపితనం చేసే అల్లరి పెద్దయ్యాక కూడా చేస్తే...నడక నేర్చే అడుగుల్లో తూలిపడితే అది తప్పటడుగు అవుతుంది. నడత నేర్చే యవ్వనంలో తప్పటడుగు పడిందంటే జీవితమే దెబ్బైపోతుందనడంలో సందేహం లేదు.

మానసికంగా ఒంటరితనం కోరుకునే వారు సృజనాత్మకత పాళ్ళు ఎక్కువగా ఉన్న రచయితలు, చిత్రకారులు, కవులు అవుతారని ఈ మద్యే ఓ వ్యక్తిత్వ వికాస పుస్తకంలో చదివాను. కానీ ఇదే ఒంటరి తనం దంపతుల మధ్య వస్తే...ఏమవుతారు...?

ఏదో లోకంలో ప్రయాణిస్తున్నట్టు ఊహాలోకంలో సంచరించుతున్నట్లు ఇంట్లో ప్రవర్తించే పిల్లలు క్లాస్‌రూమ్‌లో వాళ్ళ స్థితి ఏంటని ఆలోచిస్తే...యవ్వనంలో కలిగే శారీరక మానసిక మార్పులకు మూలాలను తెలియక ఓ ఆలోచన వైపు మళ్ళితే...?

కోరిక అనేది క్రమంగా హింసిస్తున్నట్లు మారుతున్నట్టుగా మన జాగ్రత్తలే ఎదుటివారికి హింసగా అనిపించి వారికి మనకి మధ్య మానసిక బంధాలను వేరయ్యే విధంగా ప్రవర్తించే ఈ మార్పులు యువతి యువకులలో అసహనం విసుగులకు కారణం ఏమై ఉంటుంది ?

సాయంత్రం ఎప్పటిలాగే పక్కనున్న అపార్ట్‌మెంట్ వైపు ఆలోచిస్తూ చూస్తుండి పోయింది దీప్తి..."అమ్మా దీప్తి..! ఏంటీ పరధ్యానం..?" తండ్రి దగ్గర అవుతుండగానే ఏదో తెలియని భయం..అది ఇంతకు ముందులా గౌరవంతో కూడినది కాదు...ఇంతకు ముందున్న ఆప్యాయతానురాగాలలో ఏ మార్పు లేకున్నా...దీప్తి ఆలోచనల్లో పడిన ప్రభావం..తండ్రి దగ్గర కూడా తన పరిస్థితిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్న క్షణం...మనసులో ఏది దాయకుండా

చెప్పేటువంటి...పరిస్థితిలో మార్పు.ఇటువంటి మార్పుకు వెనుక గల కారణాన్ని ఏమని అర్థం చేసుకోవాలి...?

ఎదుటి వ్యక్తి పట్ల అనుమానం పెంచుకునే పరిస్థితుల్లో నలగడానికి సమాజం కారణమై సీతను "ఆంక్షల అశోక వనంలో బంధించిందా..?"

యువతీ యువకుల్లో శారీరక మార్పులను గురించి మరింతగా అధ్యయనం చేసిన తరువాత బాధ్యత గల తల్లిదండ్రులు టీనేజ్ పిల్లలకు చెప్పవలసినటువంటి విజ్ఞాన సారాన్ని అందించే ప్రయత్నం ఇది. ఇది వరకే నాలో ఏం జరుగుతుంది? అనే పేరుతో చిరు పుస్తకంలో కొన్నింటిని పొందు పరిచే ప్రయత్నం చేశాను.కానీ , తరువాతి దశలోని మరి కొంత సమాచారాన్ని నిక్షిప్తం చేయాల్సిన అవసరం వచ్చిందనీ, యువతీ యువకులకే గాక తల్లిదండ్రులకు కూడా కొన్ని సూచనల సమాహారంగా అందించ వలసిన అవసరాన్ని గుర్తించి... " పూలతోటలో ముళ్ళుంటాయ్..! " అనే శీర్షికతో విస్తృత అంశాలకు చెందిన పుస్తకాన్ని మీ ముందుకు తీసుకొని రావడం జరిగింది. ఇది ఇంత వరకు మీ ముందుకు తెచ్చిన పుస్తకాలలో 20 వదని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. ఇది కేవలం మీ ఆదరణ వల్లనే సాధ్యమైనది.కృతజ్ఞతలు.

మీ...
నల్లా సాయిరెడ్డి ఎమ్.ఎ
రాంపురం - గ్రామం మరియు పోస్ట్
గార్ల - మండలం
ఖమ్మం - జిల్లా
తెలంగాణ రాష్ట్రం
( 30-03-2015 )
E-Mail : wait4urmsg.saireddy@gmail.com

సర్వహక్కులు రచయితవి.

1

"ఏరా...? రాకేష్...ఏమయిందిరా..? నువ్విలాగే చదివితే కనుక దేనికి పనికి రాకుండా పోతావ్..ఇదే జరుగుతుంది...నీతో పాటూ చదివే వాళ్లంతా ర్యాంకుల కోసం పరుగెత్తుతుంటే నువ్వు మాత్రం పాస్ మార్కులు కూడా అతి కష్టమవుతున్నాయ్...పదవ తరగతి దాకా ఎలా చదివే వాడివి..? మరిప్పుడు ఏమయింది...నువ్వేదో ఇంజనీర్ అవ్వాలనీ రాత్రి పగలు కష్టపడి సంపాదించిన సొమ్ము మొత్తం..నా ఆరోగ్యాన్ని కూడా లక్ష్యపెట్టకుండా ధారపోస్తుంటే..చివరకి నాకు ఇది మిగుల్చుతున్నావా..? నా కొలిగ్స్ అంతా వాళ్ల అబ్బాయిలు అమ్మాయిలు సాధించిన మార్కులనూ ర్యాంకులనూ గురించి చెప్తూ ఉంటే నేనేం చెప్పనూ...పక్కింట వాళ్ల అమ్మాయి చూశావా ఫస్ట్ ర్యాంక్ గురించి తప్ప మరో మాటే లేదట...నువ్వేమో టైంకి ఇంత లోపలేయడం తప్ప బుక్ తెరచి చదువుతున్నావా..."నాన్న కుమార్ ఆవేదనతో చెప్పిన మాటలే అయినా..ఎటువంటి చలనం లేకుండా వింటున్నా రాకేష్ మనసు ఎంతగా నొప్పించి ఉంటాయి..?

ఉదయం కుమార్ చెప్పిన కాలేజీ క్లాస్‌కు ఎగనామం దిద్ది, రియాక్షన్ కాలేజి ప్రక్కనున్న చెట్టు దగ్గర ...స్నేహితుడితో రాకేష్

"అరేయ్..కుమార్ (అదే పేరున్న స్నేహితుడితో...) నేను చేసిన తప్పేంటో చెప్పు నిద్ర లేవడం ఆలస్యం అయింది..దానికే..అంత రాద్ధాంతం చేయాలా..? కంప్యూటర్ ప్రాజెక్ట్‌లో లేటయింది దానికే ఉదయం ఆయన వంశ చరిత్ర నుండి ప్రస్తుతం భవిష్యత్తులనూ ఏకరువు పెట్టి మరీ తిట్టాలా..?అయినా నాన్న సంపాదన సరిపోదంటే నేనేం చేయను..ఆ వయసులోనే గౌతమబుద్ధుడైనట్టు తిడుతున్నాడు గానీ తాతయ్య చెప్తేనే తెలిసింది...వర్థి మొద్దట..(మనసులో అణచిపెట్టుకున్న కోపం అల్లుకున్న కథతో సహా..) "మన ముందేదో పలుకుతారు గానీ వాళ్లగురించి మనకి తెలిస్తే మాత్రం మా బతుకు ఇలా అయింది కాబట్టే మీరు అలా చేయొద్దనీ ఓ కవరింగ్ తగిలించేస్తార్రా...ఇలా గేలి చేసుకుంటూ క్యాంటిన్ వైపుకు నడిచారు..కాలేజీ వదిలే దాకా కాలక్షేపం తరువాత ఇల్లు చేరతారు రోజులాగే...

2

" హాయ్..నిక్కీ..ఏమయిందీ డల్‌గా కనిపిస్తున్నావు..?" కాలేజీ మెట్లపై దిగాలుగా కూర్చొని ఉన్న నిఖిలను పలకరిస్తూ సౌమ్య వచ్చి పక్కన కూర్చుంది. ఆత్మీయతను ఆశిస్తున్న మనసుకు పలకరింత ఊరట ఇవ్వకున్నా ఊతం దొరకినట్లయింది ..మనసులో మాటలు మెల్లగా పెదవి దాటుతున్నాయి..ఉదయం..ఉదయం...ఆ ఏమయిందే..

"నిక్కీ...లేవే..రాత్రి నేను వచ్చే సమయానికి లేటవుతుందనీ ఫోన్ చేసి తిని పడుకొమ్మని చెప్పానా...నువ్వేమో..ఆ రాధ ఇంటికి వెళ్తావా...?మన స్టేటస్ ఏంటీ..! ఆ పని మనిషి కూతురు దగ్గరకి వెళ్లాల్సిన అవసరం నీకేంటీ..? అని అని.." చేతిపైన ఉన్న బెల్ట్ తీసుకొని కొట్టిన గుర్తును చూపించింది. "ఇదంతా సరే గానీ ఆంటీకి కోపం తెప్పించిన పనేం చేశావని కొట్టిందసలు..?" సౌమ్య ప్రశ్నలకు బదులు చెప్పే స్థితిలో లేని వయసు..తెలియని అమాయకత్వం...

కారణాలను ఊహించడం చాలా తేలిక...

"ఎంత కష్టపడి సంపాదించామనీ అనుకుంటామే గానీ...వాళ్లకు సఖవంతంగా సౌకర్యవంతమైన జీవనాన్ని అందిస్తున్నామనే ఊహిస్తుంటాము గానీ...ఆత్మీయంగా పలకరించే పిలుపు కోసం పరితపించి పోతూంటారు..ఇలాంటి సమయంలో ఎవరైన కాస్తంత ప్రేమ పూర్వకంగా మాట్లాడారంటే చాలు..ఇట్టే సర్వస్వం ఆ ప్రేమ మూర్తులే అని భావించి, వారి ప్రేమ కోసం పరితపించి పోతూంటారు.."

చెల్లి ప్రేమకై పరితపించే అన్నయ్యకు చెల్లి
అనాధకు తల్లిదండ్రుల అనుబంధానికి
ఒక చెల్లి అక్క పలకరింపు పలవరింతలో
ఓ స్నేహితుడు తన మిత్రుడి ఆత్మీయ పలకరింతకు
తల్లిదండ్రుల ప్రేమ తెలియని చిన్నారికి అమ్మ నాన్న
ఒంటరిగా పెరిన వ్యక్తికి ఉమ్మడి కుటుంబానికి
ఉమ్మడి కుటుంబంలో పెరిగిన వ్యక్తి ఒంటరితనానికీ

..............................వ్యతిరేక పరిస్థితుల చేత ఆకర్షింపబడతారు అనేది సర్వ సాధారణ విషయం..వీటిల్లో ఏ చిక్కు లేదు..కానీ సమాజంలో తప్పులుగా పరిగణింపబడుతున్న బంధాలు తరస్కరింపబడతాయి.

(అన్ని బంధాల్లో ఇటువంటి భావనలే ఉన్నాయనీ చెప్పడం నా ఉద్దేశ్యం కాదు..కేవలం కొన్ని స్థితులు మన కుటుంబంలో అడుగుపెట్టాయంటే పూర్తి కుటుంబాన్ని అల్లకల్లోలం చేస్తుంటాయి)

"కన్నబిడ్డల మీదనే ఆశలన్నీ పెట్టుకొని బతుకుతున్న మీకు వాళ్లని ఆత్మీయంగా పలకరించడానికి కూడా తీరిక లభించక సంపాదించి...ఏం చేద్దామనీ?"

**తల్లిదండ్రులూ...మీరు గొప్ప వారు పిల్లల క్షేమం గురించి, వారి సౌఖ్యాలనూ, సౌకర్యాలనూ...మీకన్నా ఇంకెవరూ ఆలోచించలేరనడంలో సందేహం లేనేలేదు...కానీ,**

**చిన్నవయసులో తల్లిదండ్రుల్లా...**

**యుక్తవయసులో స్నేహితుల్లా...**

**అభివృద్ధిలో ఆత్మీయుల్లా...**

**చేయూతను అందించండి..మేము సాధిస్తాం...!!!**

ఉదయం లేస్తే చదువు చదువు అని ర్యాంకుల కోసం చదివిస్తునే ఉన్నాం...వారు పోటీ పడుతూనే ఉన్నారు...మానసికంగా వత్తిడికి గురి అవుతూనే ఉన్నారు...కాలేజీలు , స్కూల్లూ ర్యాంకుల రేసుల్లో పతకాల పంటను పండించుటకుంటూనే ఉన్నారు ...విద్యార్థి మాత్రం నైతిక ఓటమికి గురి అవుతూనే ఉన్నాడు...లైఫ్‌స్కిల్స్, కమ్యునికేటివ్ స్కిల్స్, ఫ్లూయింట్ ఇంగ్లీష్‌నూ, కంప్యూటర్ స్కిల్స్‌నూ అందిస్తూనే ఉన్నారు...కానీ తల్లిదండ్రులుగా మీరు అందించాల్సిన విజ్ఞానం కూడా ఉంది...ఉత్తమ పౌరులు గల సమాజాన్నిచ్చుటకు...సరైన యవ్వనాన్ని గడపటానికి కావలసిన స్కిల్స్‌ను అందించే చిరు ప్రయత్నమే..."దాటి వచ్చిన ఆఖరిమెట్టు"

నల్లా సాయి రెడ్డి

# న్యూస్ చదవండి...

# న్యూసెన్స్ కాదు...

# సాధించాం. సాధిస్తున్నాము.. సాధిస్తూనే ఉంటాం...!

"పోస్టర్ ట్యాగ్‌లైన్ అనుకుంటున్నారా ఏంటీ...లేదండి బాబూ...కింద ఇచ్చిన కొన్ని స్కోరింగ్స్‌ను గమనించండి మీకే అర్ధం అవుతుంది..మనం సాధిస్తున్నదేమిటో మీకళ్ల ముందు నిజాన్ని ఉంచాను పరిశీలించండి..."

## భారత్‌లో

| సంవత్సరం | ఎ | బి |
|---|---|---|
| 2004 | 182 | 33 |
| 2005 | 183 | 59 |
| 2006 | 193 | 48 |
| 2007 | 207 | 37 |
| 2008 | 214 | 67 |
| 2009 | 213 | 97 |
| 2010 | 221 | 72 |



ఇదంతా పారిశ్రామిక అభివృద్ధో లేక విద్యాభివృద్ధో కాదు...సరిగ్గా గమనిస్తే నివ్వెరబోయే అర్ధమవుతుంది. కాలమ్ "ఎ"లో ఉన్నవి మొత్తం రిపోర్టింగ్ అయిన నేరాలు కాగా అందులో గల అత్యాచారం కేస్‌లు అధికారిక లెఖ్ఖల ప్రకారం రికార్డైన కేస్‌లు కాలమ్ "బి" నందు ఉదహరింపబడ్డాయి. ఇదంతా కేవలం రికార్డుల కెక్కిన లెఖ్ఖలు కాగా చీకట్లో భయం భయంగా అణచిపెట్టబడిన, కోర్టుల దగ్గరకు రికార్డులకు రానివి, అనాధ శవాలుగా మిగిలినవి ఎన్నో...ఈ చర్యలను మనం హర్షించగలమా...



"పొత్తిళ్లలో ఉండాల్సిన బిడ్డ పుట్టిన ఐదు నిమిషాల లోపు చెత్తకుండీలో ప్రత్యక్షం అవుతుంది.ఏ కన్నతల్లి ప్రేమ మాత్రం కన్నబిడ్డను ఇంత నిర్ధయాగా వదిలి వెళ్లనిస్తుందీ..?జరిగినది ఏంటో ఊహించగలం.. కానీ...ఓ నిముషం ఆలోచించండి... ఎవ్వరో చేసిన చిన్న తప్పుకు పసిబాల్యం చిత్తయిపోతే...తల్లిదండ్రుల బంధంలోని ఆత్మీయతకు విముఖత ఏర్పరుచుకుంటే.. రేపటి వాడి భవిష్యత్తు..?ఆ పసిగుడ్డు కుక్క ఆకలికి బలైపోతే..మీ శరీరం ముక్కలౌతున్న బాధ తట్టుకోగలవా..? తెలిసి తెలియని తప్పటడుగులు వేసే సమయంలో...అడుగులు జారనివ్వని పట్టు సాధించుకోవలసిన అవసరం లేదంటారా..?

"నిర్భయ" సంఘటన మానవ చరిత్రకే ఓ మాయని కళంకం..చెరిగిపోని పచ్చబొట్టులాంటిది.ఓ జంతువు ఆక్రమించుకున్న పశుత్వం చూపించి వశపరుచుకున్న మ(మృ)గాడి పశుత్వం..ఏ నాటికి మరచిపోని చేదునిజం..ఇలా శాడిజంతో జరిగే కోరికే మనిషి దిగజారేందుకు మొదటిమెట్టు...

విద్యార్థిని కన్నబిడ్డల్లా చూసుకునే టీచర్ దగ్గరకి చేరాలంటే భయం,
కలిగిన అసౌకర్యాలు బాధలు చెప్పుకునేందుకు తండ్రి దగ్గర కూతురి భయం,
ఆత్మీయుడి దగ్గర చేరాలంటే ఆత్మీయతే చూపునో..ఆకలి చూపులో అనే భయం,
సహవిద్యార్థితో స్నేహాన్ని చేయాలన్నా భయం..
బస్సులో ఒంటరి ప్రయాణం భయం...ఉద్యోగం చేయాలంటే భయం...
మనుషులంటే మనుషులకు ప్రతీక్షణం భయం అయితే...
భయం లేకుండా నిశ్చింతగా నిద్రబోయే క్షణం లేనప్పుడు...
మనం జనంలో బ్రతుకున్నామా..? జనారణ్యంలో బ్రతుకున్నామా...?,
అందుకే సరైన విజ్ఞానాన్ని అందుకోవలసిన అవసరం ఉందంటారు కదా,,,
అయితే ఇక్కడ మీరొక విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం లేకపోలేదు..

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Poolathotalo+Mulluntay

* * *